# పెన్ పవర్

## తెలంగాణ రౌండప్

మంగళవారం | 26 ఆగస్టు 2025 | పేజీలు 8




# అనుమతి లేకపోతే కేబుల్ వైర్లు తొలగించొచ్చు

**హైదరాబాద్ పెన్ పవర్:** విద్యుత్ స్తంభాలపై ఇంటర్నెట్, కేబుల్ వైర్ల తొలగింపుపై సోమవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఇటీవల రామంతాపూర్ విద్యుత్ ప్రమాద ఘటనలో ఐదుగురు ప్రాణాలు కోల్పో యిన సంగతి తెలిసిందే. విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్ల వల్లనే ప్రమాదం చోటు చేసుకున్నట్లు పోలీసులు ప్రాథమికంగా నిర్ధరించారు. ఈ క్రమంలో జీహెచ్ఎంసీ వ్యాప్తంగా విద్యుత్ స్తంభాలపై ఉన్న కేబుళ్లను సిబ్బంది తొలగిస్తున్నారు. దీంతో ఎయిర్‌టెల్ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. అనుమతి తీసుకున్న కేబుళ్లను సైతం తొలగిస్తున్నారని సంస్థ తరఫు న్యాయవాది కోర్టుకు వివరించారు. ఏయే స్తంభాలకు అనుమతి తీసుకున్నారో చూపించాలని టీజీఎస్పీడీసీఎల్ తరఫు న్యాయవాది కోరారు. వాదనలు విన్న ధర్మాసనం అను మతిలేని కేబుళ్లను తొలగిం చొచ్చని ఆదేశించింది. తదుపరి విచారణను వాయిదా వేసింది.

# యూరియా కష్టాలు..

## పంపిణీ కేంద్రాల వద్ద రైతుల బారులు

**హైదరాబాద్ పెన్ పవర్:** యూరియా కోసం తెలంగాణలో పలుచోట్ల రైతులు పడిగాపులు కాస్తున్నారు. పంపిణీ కేంద్రాల వద్ద సోమవారం తెల్లవారుజాము నుంచే బారులు తీరారు. నల్గొండ జిల్లాలోని త్రిపురాంతకం, శాలిగౌరారం పీఏసీఎస్‌ల వద్ద క్యూలైన్లలో ఆధార్ కార్డులు, చెప్పులుపెట్టి నిరీక్షిస్తున్నారు. సూర్యాపేట జిల్లా అనంతగిరిలో ఉదయం 5 గంటల నుంచే రైతులు క్యూ కట్టారు. పలు కేంద్రాల వద్ద ఉద్రిక్త వాతావరణం నెలకొనడంతో పోలీసులు పహారా కాస్తున్నారు. మెదక్ జిల్లా శివ్వంపేటలో సహకార సంఘం వద్ద యూరియా కోసం రైతులు బారులు తీరారు. పాదరక్షలు, ఇటుకలు, రాళ్లతో నర్సాపూర్–తూప్రాన్ 161ఏఏ జాతీయ రోడ్డు వరకు ఉంచారు. ఇటీవల భారీ వర్షాలు కురవడంతో గత కొన్ని రోజులుగా యూరియా కొరతతో తెల్లవారుజామున నుంచి వందలాది మంది రైతులు, మహిళలు చిన్న పిల్లలను ఎత్తుకుని గంటల తరబడి క్యూలో ఉన్నారు. ఆయా జిల్లాల కలెక్టర్లు ఎప్పటికప్పుడు పరిస్థితిని సమీక్షిస్తున్నారు. ప్రతి రైతుకూ యూరియా బస్తాలు అందేలా చర్యలు చేపడుతున్నారు.



# ఢిల్లీకి సీఎం రేవంత్.. బీసీ రిజర్వేషన్లపై న్యాయనిపుణులతో చర్చ

- ఢిల్లీలో సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో సీఎం రేవంత్ రెడ్డి భేటీ
- బీసీలకు 42 శాతం రిజర్వేషన్ల కల్పనకు రేవంత్ రెడ్డి ప్రయత్నాలు
- మంత్రులతో కలిసి ఢిల్లీకి వెళ్లిన రేవంత్ రెడ్డి
- రిజర్వేషన్ల అమలుపై సలహాలు తీసుకోవడానికి ఢిల్లీకి వచ్చినట్లు భట్టి విక్రమార్క వెల్లడి



**హైదరాబాద్ పెన్ పవర్:** తెలంగాణలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రయత్నాలు ముమ్మరం చేశారు. ఈ క్రమంలో కాంగ్రెస్ నేత, సుప్రీంకోర్టు సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్వీతో సమావేశమయ్యారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, శ్రీధర్ బాబు, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డితో కలిసి ముఖ్యమంత్రి ఢిల్లీకి వెళ్లారు.

స్థానిక సంస్థల ఎన్నికల్లో 42 శాతం రిజర్వేషన్ల అమలుకు న్యాయపరంగా ఎటువంటి చిక్కులు లేకుండా చూసేందుకు సలహాలు తీసుకోవడానికి ఢిల్లీకి వచ్చినట్లు మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. జస్టిస్ సుదర్శన్ రెడ్డి, సీనియర్ న్యాయవాది అభిషేక్ మను సింఘ్విని కలిసి న్యాయ సలహాలు తీసుకుంటామని ఆయన పేర్కొన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రులు మంగళవారం ఢిల్లీ పర్యటనను ముగించుకుని బీహార్‌కు వెళ్లనున్నారు.



# తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా?

**హైదరాబాద్ పెన్ పవర్:** సీఎం ఓయూ పర్యటన దృష్ట్యా విద్యార్థులను అరెస్టు చేయడం అప్రజాస్వామికమని మాజీ మంత్రి హరీశ్‌రావు విమర్శించారు. అరెస్టు చేసిన విద్యార్థులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. తెలంగాణ సమాజంపై నిషేధాజ్ఞలు విధిస్తారా? అని ప్రశ్నించారు. జాబ్ క్యాలెండర్‌ను జాబ్ లెస్ క్యాలెండర్ చేశారని ఎద్దేవా చేశారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## సుప్రీం తీర్పును అమిత్ షా వక్రీకరించడం సరికాదు: రిటైర్డ్ జడ్జీలు



**హైదరాబాద్ పెన్ పవర్:**.ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థిగా పోటీ చేస్తున్న సుదర్శన్ రెడ్డిపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను మాజీ న్యాయమూర్తులు తప్పుబట్టారు. సల్వాజుడుం తీర్పుతో నక్సలిజాన్ని సమర్థించినట్లు కాదన్నారు.
నక్సలిజానికి మద్దతుగానే సుదర్శన్ రెడ్డి సల్వాజుడుం తీర్పు ఇచ్చారు.. సల్వాజుడుం ఉంటే 2020లోనే నక్సలిజం అంతమయ్యేదని అమిత్ షా ఇటీవల వ్యాఖ్యలు చేశారు. అమిత్ షా వ్యాఖ్యలను మొదట్లోనే ఖండించిన జస్టిస్ బి. సుదర్శన్ రెడ్డి.
హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలను రిటైర్డ్ సుప్రీం, హైకోర్టు జడ్జీలు తీవ్రంగా ఖండించారు. అమిత్ షా తప్పుగా అర్థం చేసుకున్నారు.. సల్వాజుడుం తీర్పుతో నక్సలిజాన్ని సమర్థించినట్లు కాదు అని.. సుప్రీం కోర్టు తీర్పును అమిత్ షా వక్రీకరించడం సరికాదన్నారు.

## ఉదయం వేళల్లో గుండెపోటు ప్రమాదం ఎక్కువట.. కార్డియాలజిస్టులు ఏం చెబుతున్నారంటే..

**హైదరాబాద్ పెన్ పవర్:**ఇటీవల కాలంలో గుండెపోటుతో మరణాలు ఎక్కువవుతుండటం, చిన్న పిల్లలనుంచి వృద్ధుల వరకు వయసుతో సంబంధం లేకుండా కార్డియాక్ అరెస్ట్ తో మృత్యువాత పడటం ఆందోళన కలిగిస్తుంది. ఆటలాడుతూ ఒకరు, జిమ్ లో వర్కవుట్ చేస్తూ మరొకరు.. రన్నింగ్ చేస్తూ, తింటూ కొందరు ఇలా గుండెపోటుతో చనిపోతున్నారు. ఈ మరణాల్లో ఎక్కువ మంది ఉదయం వేళల్లో జరిగినవే అని డాక్టర్లు చెబుతున్నారు. ఉదయం పూట కార్డియాక్ అరెస్ట్ లకు కారణం ఏంటీ.. కార్డియాలజిస్టులు ఏం చెబుతున్నారు?ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రకారం..2022 లో 19.8 మిలియన్ల మంది గుండె సంబంధ వ్యాధులతో చనిపోయారు. ఇది ప్రపంచవ్యాప్తంగా జరిగిన మొత్తం మరణాలలో దాదాపు 32శాతం. వీటిలో 85వాతం మరణాలు గుండెపోటు ,స్ట్రోక్ కారణంగా సంభవించాయి. గుండెకు రక్తం,ఆక్సిజన్‌ను పంపే ధమనిలో అడ్డంకులు ఏర్పడినప్పుడు గుండెపోటు సంభవిస్తుంది.

గుండెపోటు వివిధ కారణాల వల్ల జరగవచ్చు. గుండెపోటుకు ప్రధాన కారణాలలో ఒకటి ఒత్తిడి కాదని, గుండెపోటుకు ఒక ప్రధాన కారణమని కార్డియాలజిస్ట్ డాక్టర్లు అంటున్నారు. ఉదయం వేళల్లో గుండెపోటు ప్రమాదాలు ఎక్కువ అని చెబుతున్నారు. ఉదయం వేళల్లో శరీరం సహజ ప్రతిస్పందనకు మేల్కోనే సమయంలో గుండెపై వత్తిడి పడుతుందంటున్నారు డాక్టర్లు. మీరు మేల్కొన్నప్పుడు శరీరం కార్టిసాల్‌లో పెరుగుదలను ప్రేరేపిస్తుంది.. ప్లేట్‌లెట్లు అంటుకుంటాయి.రక్తపోటు పెరుగుతుంది. నిద్ర లేచిన 0-నుంచి 100 సెకన్లలో కార్డియాక్ అరెస్ట్ ప్రమాదం ఎక్కువగా ఉంటుందని, ముఖ్యంగా ఉదయం 7 గంటలనుంచి 11 గంటల మధ్య కాలంలో ఇది ఎక్కువ అని డాక్టర్లు చెబుతున్నారు. అదేవిధంగా సాయంత్రం 5గంటలనుంచి 6 గంటల మధ్య లో కూడా గుండెపోటు ప్రమాదం ఉందని అంటున్నారు. చాలా గుండెపోటులు కార్టిసాల్ పెరుగుదల, ప్లేట్‌లెట్ అంటు పెరగడం,రక్తపోటు పెరుగుదల గుండెపోటు ,ఆకస్మిక గుండె మరణాల ప్రమాదాన్ని పెంచుతుందని డాక్టర్లు చెబుతున్నారు.
డాక్టర్ల వార్నింగ్.. మీ ప్రమాదాన్ని పెంచే ఉదయం అలవాట్లు
గుండెను రక్షించడంలో,హృదయ సంబంధ సంఘటనల ప్రమాదాలను తగ్గించడంలో మీకు సహాయపడే సున్నితమైన ఉదయం దినచర్యను అవలంబించాలని డాక్టర్లు నొక్కి చెబుతున్నారు. గుండె ఆరోగ్యంగా ఉండాలంటే మేల్కొన్న వెంటనే చేయవలసిన ,చేయకూడని కొన్ని విషయాలను సూచించారు.

# చేవెళ్లలో ఘోరం.. లారీ కింద నలిగి తండ్రీకూతుళ్ల దుర్మరణం

రంగారెడ్డి జిల్లా చేవెళ్లలో ఘోర రోడ్డు ప్రమాదం
లారీ ఢీకొని తండ్రీకూతుళ్లు అక్కడికక్కడే మృతి
పాఠశాల నుంచి తిరిగొస్తుండగా జరిగిన దుర్ఘటన
ద్విచక్ర వాహనాన్ని వెనక నుంచి ఢీకొట్టిన లారీ
లారీ చక్రాల కింద నలిగిపోయిన తండ్రీకూతుళ్లు

**హైదరాబాద్ పెన్ పవర్:**రంగారెడ్డి జిల్లాలో విషాదకర ఘటన చోటు చేసుకుంది. చేవెళ్ల సమీపంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో తండ్రీకూతుళ్లు దుర్మరణం చెందారు. పాఠశాల నుంచి ఇంటికి తిరిగి వెళుతుండగా లారీ రూపంలో వచ్చిన మృత్యువు వారిని కబళించింది. ఈ హృదయ విదారక ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.
రవీందర్ (32) తన కుమార్తె కృప (12)ను ద్విచక్ర వాహనంపై ఇంటికి తీసుకువెళుతుండగా ఈ ప్రమాదం జరిగింది. కృప చేవెళ్లలోని గురుకుల పాఠశాలలో చదువుతోంది. పాఠశాల ముగిసిన తరువాత తండ్రి తన కుమార్తెను ఇంటికి తీసుకువెళుతుండగా ఈ దుర్ఘటన సంభవించింది. వారు ప్రయాణిస్తున్న మార్గంలో వెనుక నుంచి వేగంగా వచ్చిన లారీ వారి ద్విచక్ర వాహనాన్ని బలంగా ఢీకొట్టింది.



ఈ ప్రమాదంలో అదుపు తప్పి కిందపడిన తండ్రీకూతుళ్ల పైనుంచి లారీ దూసుకెళ్లింది. లారీ టైర్ల కింద నలిగిపోవడంతో ఇద్దరూ అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయారు. తండ్రీకూతుళ్లు
రోడ్డు ప్రమాదంలో మృతి చెందడంతో వారి కుటుంబంలో, స్థానికంగా విషాద ఛాయలు అలుముకున్నాయి.

## కొత్త జడ్జీల నియామకానికి..సుప్రీంకోర్టు కొలీజియం గ్రీన్ సిగ్నల్



**హైదరాబాద్ పెన్ పవర్:**సుప్రీంకోర్టులో కొత్త జడ్జీల నియామకానికి కొలీజియం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. సోమవారం (ఆగస్టు25) న జరిగిన సమావేశంలో అత్యున్నత న్యాయస్థానాకి ఇద్దరు కొత్త జడ్జీలను నియమించాలని కొలిజీయం నిర్ణయించింది. బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ అలోక్ ఆరాధే, పాట్నా హైకోర్టు సీజే జస్టిస్ విపుల్ మనుభాయ్ పంచోలిని సుప్రీంకోర్టు న్యాయమూర్తులుగా కొలీజియం సిఫారసు చేసింది. ఈ నియామకంతో సుప్రీంకోర్టుకు 34 మంది న్యాయమూర్తులతో బెంచ్ బలోపేతం అవుతుంది. ప్రధాన న్యాయమూర్తి గవాయ్ నేతృత్వంలో న్యాయమూర్తులు జస్టిస్ సూర్యకాంత్, జస్టిస్ విక్రమ్ నాథ్, జస్టిస్ జెకె మహేశ్వరి, జస్టిస్ బివి నాగరత్నలతో
ఐదుగురు సభ్యుల సుప్రీంకోర్టు కొలీజియం సోమవారం జరిగిన సమావేశంలో ఈ సిఫార్సులను ఆమోదించింది.
జస్టిస్ అలోక్ ఆరాధే ఈ ఏడాది జనవరిలో బాంబే హైకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా బాధ్యతలు చేపట్టారు. కాగా జస్టిస్ విపుల్ ఎం పంచోలి జూలైలో పాట్నా హైకోర్టు సీజేగా బాధ్యతలు చేపట్టారు.
జస్టిస్ పంచోలి గుజరాత్ హైకోర్టులో న్యాయవాదిగా ప్రాక్టీస్ చేశారు.అసిస్టెంట్ గవర్నమెంట్ ప్లీడర్ ,అదనపు పబ్లిక్ ప్రాసిక్యూటర్‌గా ఏడు సంవత్సరాలు పనిచేశారు.అహ్మదాబాద్‌లోని ఆల్మా మేటర్ సర్ %వాూ% షా కాలేజీలో 21 యేళ్లు విజిటింగ్ ఫ్యాకల్టీగా కూడా పనిచేశారు.

## హైదరాబాద్‌లో నడిరోడ్డుపై దాదాగిరి.. ఫార్చునర్ కారును ఓవర్ టేక్ చేశారని పొట్టు పొట్టు కొట్టారు



హైదరాబాద్ పెన్ పవర్: పట్టపగలు.. నట్టనడి రోడ్డుపైన జనం చూస్తుండగానే దాదాగిరికి దిగారు ఫార్చునర్ కారులో వచ్చిన యువకులు. కారును ఓవర్ టేక్ చేశారని రోడ్డుపైనే కారు ఆపి బైక్ పై ఉన్న యువకులపై దాడికి దిగారు. బైక్ పై ను కిందికి తోసి మీదపడి పొట్టుపొట్టు కొట్టారు. కిక్ బాక్సింగ్ చేస్తున్నారా అన్నట్లుగా పిడిగుద్దులు గుద్దారు. అంతటితో ఆగకుండా బ్యాట్ తో విచక్షణా రహితంగా కొట్టారు. ఈ ఘటన హైదరాబాద్ బండ్లగూడలో సోమవారం (ఆగస్టు 25) చోటు చేసుకుంది. మధ్యాహ్నం యువకులు బైక్ పై వెళ్తుండగా.. వేగంగా వచ్చిన ఫార్చునర్ కార్ బైకు ముందు ఆపిన గుర్తు తెలియని వ్యక్తులు.. బైక్ పై వెళ్తున్న యువకులను కిందికి తోసేశారు. మా కారుకే సైడ్ కొడతావా అంటూ మీదపడి దాడికి దిగారు. బండ్లగూడ సవేరా హోటల్ దగ్గర దాడి జరగటంతో ట్రాఫిక్ జాం అయ్యింది. అందరూ చూస్తుండగా.. బైక్ పై వెళుతున్న వ్యక్తిపై పట్టపగలే దాడి చేయడం దారుణం అంటూ స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. దాడిని ఆపాలని చూసినా వినిపించుకోలేదని తెలిపారు. దాడి చేసిన వారిని గుర్తించి చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## సినీ కార్మికులకు అండగా ఉంటాం.. ప్రభుత్వం నుంచి భరోసా కల్పిస్తం: మంత్రి వివేక్ వెంకటస్వామి



హైదరాబాద్ పెన్ పవర్: సినీ కార్మికులకు అండగా ఉంటామన్నారు మంత్రి వివేక్. రవీంద్రభారతిలో తెలంగాణ మూవీ టీవీ %డ% డిజిటల్ ఆర్టిస్ట్ అసోసియేషన్ నాయకులు మంత్రి వివేక్ కు సన్మానం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన.. ప్రభుత్వం తరపున సినీ కార్మికులకు భరోసా కల్పిస్తామన్నారు. త్వరలోనే సినీ కార్మికులతో మరో మీటింగ్ ఏర్పాటు చేస్తానని చెప్పారు. కార్మిక శాఖ మంత్రిగా ప్రభుత్వం నుంచి ఏదో ఒక లాభం జరిగేలా చూస్తానని చెప్పారు వివేక్. ఆర్టిస్ట్ పెన్షన్ కోసం ఢిల్లీ స్థాయిలో కూడా మాట్లాడుతానని చెప్పారు. ఇన్ఫర్మేషన్ అండ్ బ్రాడ్ క్యాస్టింగ్ మినిస్టర్ కు కూడా లెటర్ రాస్తామన్నారు. ఒకటే యూనియన్ గా ఉండి కొట్లాడాలని ఆర్టిస్టులకు విజ్ఞప్తి చేశారు మంత్రి వివేక్. సినీ కార్మికులకు కావాల్సిన ఆఫీస్ బిల్డింగ్ కోసం కలెక్టర్ కు లేక రాస్తానని.. సీఎంకు కూడా చెప్తానన్నారు. సినీ కార్మికుకు ఆఫీస్ ను ఏర్పాటు చేస్తామన్న వివేక్.... ఆరోగ్యశ్రీ అంశం సీఎం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు. ఇందిరమ్మ ఇళ్ళు కావాలని చాలా మంది అడుగుతున్నారని.. జూబ్లీహిల్స్ లో దీనిమీద తొందరలోనే చర్చిస్తామన్నారు వివేక్.

## గచ్చిబౌలిలో రేవ్ పార్టీ.. పట్టుబడ్డ ఈస్ట్ గోదావరి డిప్యూటీ తహసీల్దార్, బెంగళూర్ పెడ్లర్లు.. హైదరాబాద్ సాఫ్ట్‌వేర్లు కూడా..





హైదరాబాద్ పెన్ పవర్:డ్రగ్స్ వినియోగంపై ఉక్కుపాదం మోపుతోంది తెలంగాణ ప్రభుత్వం. అందుకోసం ఈగల్ అనే వ్యవస్థను ఏర్పాటు చేసి డ్రగ్స్, మాదకద్రవ్యాల సరఫరాను కట్టడి చేస్తోంది. అయినప్పటికీ స్మగర్లు, డ్రగ్ పెడ్లర్లు తగ్గడం లేదు. అపార్టుమెంట్లలో, ఫామ్ హౌస్ లలో సీక్రెట్ గా రేవ్ పార్టీలు నిర్వహిస్తూనే ఉన్నారు. సోమవారం (ఆగస్టు 25) హైదరాబాద్ లో రేవ్ పార్టీ నిర్వహిస్తున్న గ్యాంగ్ ను పట్టుకున్నారు పోలీసులు.
గచ్చిబౌలి పోలీస్ స్టేషన్ పరిధిలో నిర్వహిస్తున్న రేవ్ పార్టీపై ఈగల్ టీమ్, గచ్చిబౌలి పోలీసులు సంయుక్తంగా ఆపరేషన్ చేశారు . 20 గ్రాముల కొకైన్, 8 ఎక్స్?టసీ గుళికలు (20 గ్రాములు), 3 గ్రాముల MDMA స్వాధీనం చేసుకున్నారు. ఈ దాడిలో ఈస్ట్ గోదావరికి చెందిన క్లౌడ్ కిచెన్ వ్యాపారి, ప్రధాన పెడ్లర్ తేజను అరెస్టు చేశారు. అదేవిధంగా పౌల్ట్రీ వ్యాపారి, ఈస్ట్ గోదావరి పెడ్లర్ విక్రం, నార్సింగికి చెందిన మన్నే నీలిమను అదుపులోకి తీసుకున్నారు.
బెంగళూరు ఇంజినీరింగ్ విద్యార్థి ట్రాన్స్‌పోర్టర్ చందన్, కొండాపూర్ కు చెందిన వైన్‌షాప్ వ్యాపారి, కస్టమర్ పురుషోత్తం రెడ్డి, సాఫ్ట్‌వేర్ ఇంజనీర్ శేరిలింగంపల్లికి చెందిన కస్టమర్ భార్గవ్ లను కూడా అదుపులోకి తీసుకున్నారు పోలీసులు. డ్రగ్ సరఫరాదారు రాహుల్ అలియాస్ సోను (బెంగళూరు) తో పాటు మరో నిందితుడు మణిదీప్ పరారీలో ఉన్నారు. ఈ కేసులో ఈస్ట్ గోదావరికి చెందిన క్లౌడ్ కిచెన్ వ్యాపారి తేజ కింగ్‌పిన్. రాహుల్ నుండి కొకైన్ తెచ్చి, ఇతరులకు సరఫరా చేసి, పార్టీలు ఏర్పాటు చేస్తుంటాడు. అదుపులోకి తీసుకున్న పోలీసులు, ఈగల్ టీం.. దీనికి వెనుక ఉన్న మిగతా ముఠా కోసం వివరాలు సేకరిస్తున్నారు.

**రాజమండ్రి, హైదరాబాద్, గోవాలో పార్టీలు ఏర్పాటు చేస్తున్న డిప్యూటీ తహసీల్దార్ :**

గచ్చిబౌలి రేవ్ పార్టీపై కీలక విషయాలు వెల్లడించారు మాదాపూర్ డీసీపీ వినీత్. రాజేశ్వరి నిలయం అనే సర్వీస్ అపార్ట్మెంట్ లో రైడ్ నిర్వహించి ఆరుగురిని అదుపులోకి తీసుకున్నట్లు చెప్పారు డీసీపీ. అరెస్ట్ అయిన వారిలో డ్రగ్ పెడ్లర్లు తేజ, విక్రమ్, ముగ్గురు వినియోగదారులు నీలిమ, పురుషోత్తం, భార్గవ్, ట్రాన్స్ పోర్టర్ చందన్ ఉన్నట్లు తెలిపారు. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ కు చెందిన డిప్యూటీ తహసీల్దార్ కూడా పట్టుబడినట్లు చెప్పారు.
రాహుల్ అనే బెంగళూరుకు చెందిన సప్లయర్ నుండి తేజ, విక్రమ్ డ్రగ్స్ కొనుగోలు చేశారని.. వీళ్లిద్దరితో పాటు నీలిమ అనే మహిళ డ్రగ్స్ ప్రొక్యూర్ చేసి గోవా, రాజమండ్రి లలో రేవ్ పార్టీలు నిర్వహించేవారు. తేజ న్యూ ఇయర్ సందర్భంగా గోవా లో ఒక రేవ్ పార్టీ ఏర్పాటు చేశారు..అందులో నీలిమ కూడా ఉన్నారు. ఈ కేసులో పట్టుబడ్డ విక్రమ్ మల్నాడు రెస్టారెంట్ సూర్యకు స్నేహితుడు అని చెప్పారు. చందన్ అనే ట్రాన్స్ పోర్టర్ ద్వారా బెంగళూరుకు చెందిన రాహుల్ నుండి నిందితులు డ్రగ్స్ కొనుగోలు చేస్తారని చెప్పారు.

ఈ కేసులు మణిదీప్ అనే నిందితుడు ఆంధ్రప్రదేశ్ లో డిప్యూటీ తాసిల్దార్ గా పని చేస్తున్నాడు. మణిదీప్ రాజమండ్రిలో ఉంటూ, రాజమండ్రితో పాటు గోవాలో పార్టీలు అరేంజ్ చేస్తాడు. రాజమండ్రిలో మణిదీప్ కు సొంత ఫామ్ హౌస్ ఉంది. అక్కడ కూడా రేవ్ పార్టీలు ఏర్పాటు చేస్తుంటాడు. నీలిమ, తేజకు మణిదీప్ డ్రగ్స్ అలవాటు చేశాడు. విక్రమ్, నీలిమ ఐటీ ఉద్యోగులు. తేజకు క్లౌడ్ కిచెన్ బిజినెస్ ఉంది.. బిజినెస్ లో లాభాలు రాకపోవడంతో రేవు పార్టీ అరేంజ్ చేస్తున్నారని తెలిపారు.
బెంగళూరుకు చెందిన డ్రగ్ పెడ్లర్ రాహుల్ కు నైజీరియన్ చెందిన మైక్ డ్రగ్స్ సప్లయ్ చేస్తాడని.. తేజా డబ్బులు ఇస్తే చందన్ తీసుకు వస్తాడని తెలిపారు. బ్లూటో థియాన్ ఇంజెక్షన్ మాటున డ్రగ్స్ తీసుకు వచ్చారని వెల్లడించారు మాదాపూర్ డీసీపీ వినీత్.

## మరోసారి బరితెగించిన పాకిస్తాన్.. పూంచ్ సెక్టార్ లో డ్రోన్ల కలకలం



హైదరాబాద్ పెన్ పవర్:పాకిస్తాన్ మరోసారి బరితెగించింది.. జమ్మూకాశ్మీర్ లో సరిహద్దు వెంట డ్రోన్లతో చొరబడేందుకు ప్రయత్నించింది. అప్రమత్తమైన భద్రతాబలగాలు వాటిపై కాల్పులు జరిపాయి. పూంచ్ జిల్లాలోని నియంత్రణ రేఖ సమీపంలో పాకిస్తాన్ కు చెందిన ఆరు డ్రోన్లు కనిపించడంతో భద్రతా ఆందోళనలు పెరిగాయి. ఆదివారం రాత్రి 9:15 గంటల ప్రాంతంలో మెంధార్ సెక్టార్, బాలకోట్, లాంగోట్,గుర్సాయ్ నల్లా ప్రాంతాల మీదుగా డ్రోన్ కార్యకలాపాలను గుర్తించినట్లు ఆర్మీ అధికారులు తెలిపారు. డ్రోన్లు చాలా ఎత్తులో ఎగురుతుండటంతో వాటిని అడ్డగించడం కష్టమైంది..డ్రోన్లు కొన్ని నిమిషాలు తిరుగుతూ పాకిస్తాన్ భూభాగానికి తిరిగి వెళ్లాయని అధికారులు చెప్పారు. ఈ డ్రోన్లను నిఘా ప్రయోజనాల కోసం మోహరించారని..ఈ ప్రాంతంలో భారత సైనిక కదలికలపై నిఘా సమాచారాన్ని సేకరించే అవకాశం ఉందని ఆర్మీ అధికారులు భావిస్తున్నారు. సెర్చింగ్ ఆపరేషన్.. సరిహద్దుల్లోడ్రోన్లు కనిపించడంతో భద్రతా దళాలు అప్రమత్తమయ్యాయి. గాలింపు చర్యలు ముమ్మరం చేశాయి. డ్రోన్లు ఎటువంటి ఆయుధాలు లేదా మాదకద్రవ్యాలను జారవిడిచలేదని నిర్ధారించారు. మరోవైపు శత్రు వైమానిక దళాలు భారత గగనతలంలోకి రాకుండా నియంత్రించేందుకు గస్తీ ముమ్మరం చేశారు. ఇటీవల కాలంలో పాకిస్తాన్ భారత భూభాగంలోకి ఆయుధాలు, పేలుడు పదార్థాలు, మాదక ద్రవ్యాలను అక్రమంగా రవాణా సహా చట్ట విరుద్ధమైన కార్యకలాపాలకు డ్రోన్లను ఎక్కువగా ఉపయోగిస్తోంది.
ఇది సరిహద్దు వెంట ఉగ్రవాదం, చొరబాటును అడ్డుకోవడంలో భద్రతా దళాలకు సవాల్ గా మారింది. ఎల్ వోసీ వెంట డ్రోన్లు ఎగరడం మూడు రోజుల్లో రెండోసారి. అంతకుముందు జమ్మూలోని గజన్సూ ప్రాంతంలో డ్రోన్ తిరిగినట్లు స్థానికులు గుర్తించారు. అది కూడా కేవలం నిఘా కోసమే పంపినట్లు భద్రతా దళాలు భావిస్తున్నాయి. డ్రోన్ స్మగ్లింగ్ ను అడ్డుకునేందుకు ప్రజల భాగస్వామ్యాన్ని కోరుతోంది అక్కడి ప్రభుత్వం. డ్రోన్ సమాచారం అందించిన వారికి రూ. 3లక్షల బహుమతిని అందిస్తామని ప్రకటించింది. ఇటీవల కాలంలో సరిహద్దుల వెంటన డ్రోన్ల గస్తీ, నిఘా భద్రతా దళాలు ఎదుర్కొంటున్న సవాళ్లను హైలైట్ చేస్తోంది. నిరంతరం నిఘా అవసరాన్ని నొక్కి చెబుతున్నాయి.

## పూజ పేరుతో పురోహితుడికే మోసం.. హైదరాబాద్‌లో రూ.6 లక్షలు కొట్టేసిన సైబర్ నేరగాళ్లు



**హైదరాబాద్ పెన్ పవర్:** సైబర్ నేరగాళ్లు చాలా ఈజీగా అమాయకులను బురిడీ కొట్టిస్తున్నారు. ఏదో ఒక ఆశ చూపించి సింపుల్ గా అకౌంట్ల నుంచి డబ్బులు మాయం చేస్తున్నారు. హైదరాబాద్ లో పూజ పేరుతో ఆఫర్ ఇచ్చి.. పురోహితుడికి షాక్ ఇచ్చారు. సోమవారం (ఆగస్టు 25) సదరు పురోహితుడు సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ను ఆశ్రయించడంతో భారీ మోసం బయటపడింది. పూజల పేరుతో పురోహితుడిని సైబర్ నేరగాళ్లు మోసం చేశారు. అతడి ఖాతా నుంచి రూ. 6లక్షలు కాజేశారు. పాతబస్తీ పురానాపూల్లో ఉంటున్న పురోహితుడికి సైబర్ నేరగాళ్లు ఫోన్ చేశారు. తాము సికింద్రాబాద్ మిలిటరీ కార్యాలయం నుంచి ఫోన్ చేస్తున్నట్లు చెప్పారు. కల్నల్ సార్ ఆరోగ్యం బాగాలేదని, 11 రోజుల పూజ కోసం 21 మంది పురోహితులు కావాలని తెలిపారు. అడ్వాన్స్ కింద రూ.3లక్షలు చెల్లిస్తామని చెప్పిన నేరగాళ్లు ఆయన యూపీఐకి రూ.10 పంపారు.

వీడియో కాల్ చేసి మిగతా డబ్బు పంపుతామని నమ్మించి కార్డు, పిన్ వివరాలను తీసుకున్నారు. దాని నుంచి పురోహితుడి బ్యాంక్ ఖాతా నుంచి విడతల వారీగా రూ.5.99లక్షలు కాజేశారు. తాను మోసపోయినట్లు గ్రహించిన బాధితుడు ఇవాళ 1930కి కాల్ చేశాడు. ఈ విషయమై హైదరాబాద్ సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## కేబుల్ కట్.. ఇంటర్నెట్ బంద్.. మణికొండ RTO ఆఫీస్‌లో పనులు అయితలేవ్ !

**హైదరాబాద్ పెన్ పవర్:** మణికొండ RTO ఆఫీస్‌లో సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. మణికొండ మున్సిపాలిటీ పరిధిలో ఎలక్ట్రికల్ స్తంభాలపై ఇష్టానుసారంగా కేబుల్స్, ఇంటర్నెట్ వైర్లను ఉండటంతో ఆ వైర్లను విద్యుత్ శాఖ కట్ చేసింది. ఈ కారణంగా.. మణికొండ %=ూ% ఆఫీస్?కు ఇంటర్నెట్ బంద్ అయింది. మణికొండ ఆర్టీవో కార్యాలయం నిత్యం రద్దీగా ఉంటుంది. మణికొండ మున్సిపాలిటీ పరిధిలోని అల్కాపురి టౌన్ షిప్?లో రోడ్ నెంబర్ 28లో విద్యుత్ స్తంభాలకు ఉన్న కేబుల్ తీగలను గత శనివారం తొలగించిన సంగతి తెలిసిందే.విద్యుత్ స్తంభాలపై 15 అడుగుల కన్నా తక్కువ ఎత్తులో వేలాడుతున్న కేబుల్స్?ను తొలగించారు. రాష్ట్ర వ్యాప్తంగా కరెంట్ స్తంభాలపై అనుమతులు లేకుండా ఏర్పాటు చేసిన కేబుల్ వైర్లను వెంటనే తొలగించాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క ఆదేశించడంతో.. మంగళవారం (ఆగస్ట్ 19, 2025) గ్రేటర్ హైదరాబాద్‌లో విద్యుత్ శాఖ అధికారులు యుద్ధప్రాతిపదికన చర్యలు చేపట్టారు. పలు ప్రాంతాల్లో కరెంట్?స్తంభాలపై ఉన్న కేబుల్?వైర్లను తొలగించారు. ఆయా ప్రాంతాల్లో ఇంటర్నెట్ సేవలు తాత్కాలికంగా నిలిచిపోయాయి. వై-ఫై కనెక్షన్లకు కూడా అంతరాయం కలిగింది. జియో, ఎయిర్ టెల్ బ్రాడ్ బ్యాండ్ యూజర్లకు ఉన్నట్టుండి ఇంటర్నెట్ బంద్ అయింది. ఈ పరిణామంతో ఇంటర్నెట్ బంద్ అయిందని, పునరుద్ధరించాలని వేల సంఖ్యలో ఎయిర్ టెల్, జియో బ్రాడ్ బ్యాండ్ విభాగానికి ఫిర్యాదులు అందాయి. విద్యుత్ స్తంభాలపై కేబుల్ వైర్లను తొలగించాలని గత ఏడాది కాలంగా కేబుల్ ఆపరేటర్లకు సూచించినప్పటికీ, వారు స్పందించకపోవడంతో ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లుతోందని డిస్కం వర్గాలు తెలిపాయి. TG SPDCL సీఎండీతో కేబుల్ ఆపరేటర్ల చర్చలు సఫలం అయిన తర్వాత వైర్లను కట్ చేయకూడదని TG SPDCL నిర్ణయించింది.

## జూబ్లీహిల్స్ బైపోల్ నిర్వాహణకు.. నోడల్ అధికారులు వీళ్లే...

**హైదరాబాద్ పెన్ పవర్:**జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక ప్రక్రియపై స్పీడ్ పెంచింది రాష్ట్ర ఎన్నికల సంఘం. జూబ్లీహిల్స్ బై ఎలక్షన్స్ నిర్వహణకు ఆగస్టు 25న నోడల్ అధికారులను నియమించారు హైదరాబాద్ జిల్లా ఎన్నికల అధికారి ఆర్వీ కర్ణన్. బీఆర్ఎస్ ఎమ్మెల్యే మాగంటి గోపినాథ్ అనారోగ్యంతో మృతి చెందడంతో ఉప ఎన్నిక అనివార్యమైంది. ఎన్నిక షెడ్యూల్ రానప్పటికీ ఉప ఎన్నిక హీట్ మొదలైంది. పార్టీలు ఇంకా అభ్యర్థులను ఇంకా ఖరారు చేయలేదు. అయితే ప్రధాన పార్టీలు కాంగ్రెస్, బీఆర్ఎస్, బీజేపీ మధ్య ప్రధాన పోటీ ఉండనుంది.




**నోడల్ అధికారులు**

మ్యాన్ పవర్ మేనేజ్మెంట - ఖైరతాబాద్ జోనల్ కమిషనర్ అనురాగ్ జయంతి

ఈవీఎం & వివిప్యాట్ నిర్వహణ - కూకట్‌పల్లి జోనల్ కమిషనర్ అపూర్వ చౌహన్

ట్రైనింగ్ - ఎల్.బి.నగర్ జోనల్ కమిషనర్ హేమంత్ కేశవ్ పాటిల్

ట్రాన్స్‌పోర్ట్ మేనేజ్మెంట్ - సి.టి.ఓ శ్రీనివాస్

మెటీరియల్ మేనేజ్మెంట్ - అడ్మిన్ అదనపు కమిషనర్ కె. వేణుగోపాల్

ఎంసిసి - అడిషనల్ ఎస్పి (విజిలెన్స్) ఎం. సుదర్శన్

లా అండ్ ఆర్డర్, వల్నరబుల్ మ్యాపింగ్, డిస్ట్రిక్ట్ సెక్యూరిటీ ప్లాన్ - డిఎస్పి నరసింహా రెడ్డి

ఎక్స్ పెండిచర్ మానిటరింగ్ - చీఫ్ ఎగ్జామినర్ ఆఫ్ అకౌంట్స్ వెంకటేశ్వర్ రెడ్డి

ఎన్నికల పరిశీలకులు - అసిస్టెంట్ వెటర్నరీ అధికారి విల్సన్

డమ్మీ బ్యాలెట్ పేపర్ - సికింద్రాబాద్ జోనల్ కమిషనర్ రవి కిరణ్

మీడియా కమ్యూనికేషన్ ఎంసిఎంసి - సిపిఆర్ఓ సెక్షన్ పిఆర్ఓ దశరథ్


సైబర్ సెక్యూరిటీ, ఐటి కంప్యూటరైజేషన్ - ఐటి జాయింట్ కమిషనర్ సి. రాధా

హెల్ప్‌లైన్ కంప్లైంట్ రీడ్రెస్సల్ ఐటి ఏఈ కార్తీక్ కిరణ్

వెబ్‌కాస్టింగ్ ఐటి ఏఈ తిరుమల కుమార్

## :ముంబై ఐకానిక్ గణేష్..లాల్ బాగ్ చా రాజా ఫస్ట్ లుక్ ఇదిగో..





**హైదరాబాద్ పెన్ పవర్:**లాల్ బాగ్ ఛా రాజా 2025 ఫస్ట్ లుక్ గణేష్ చతుర్థికి ముందే విడుదలైంది. ఈ అన్ వీల్ తో లక్షలాది మంది భక్తుల ఎదురుచూపులు ముగిశాయి. గణేష్ చతుర్థి ఆగ

స్టు 27 నుంచి సెప్టెంబర్ 6 వరకు జరుపుకోనున్నారు. ఈ ఏడాది కూడా ముంబై లాల్ బాగ్ ఛా రాజా గణపతి భక్తులకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది.లాల్‌బాగ్ రాజుగా గౌరవించబడే ముంబై ఐకానిక్ విగ్రహం రాకతో ముంబై అంతటా ఉత్సాహం, భక్తిని రేకెత్తించింది.

2025 ఆగస్ట్ 24న సాయంత్రం 7 గంటలకు లాల్ బాగ్ ఛా రాజా ఫస్ట్ లుక్ అధికారికంగా విడుదల చేశారు. ఈ ఏడాది గణపతి విగ్రహాన్ని మజెంటా రంగు పూల అలంకరణతో, ఆకర్షణీయమైన కళాత్మకతతో రూపొందించారు. సంప్రదాయ పాటలు, డాన్సులతో విగ్రహాన్ని మండపానికి తీసుకొచ్చారు. లాల్ బాగ్ ఛా రాజా 2025 ఫస్ట్ లుక్ గణేష్ చతుర్థికి ముందే విడుదలైంది. ఈ అన్ వీల్ తో లక్షలాది మంది భక్తుల ఎదురుచూపులు ముగిశాయి. సుమారు12 అడుగులు ఎత్తున్న ఈ లాల్ బాగ్ ఛా విగ్రహం ఆకర్షణగా నిలిచింది. లాల్ బాగ్ ఘాట్ వేదికపై ప్రత్యేకంగా నిర్వహించిన పూజాది కార్యక్రమాలు యువత నుంచివృద్ధుల వరకు అందరిని ఆకట్టుకున్నాయి..

**చరిత్ర, విశిష్టత**

లాల్ బాగ్ ఛా రాజా గణేషుని 1934నుంచి ప్రతిష్ట చేస్తున్నారు. లాల్‌బాగ్చా రాజా మూలాలు ఒక శతాబ్దం నాటివి. 1900ల ప్రారంభంలో పరేల్‌లోని లాల్‌బాగ్ ప్రాంతంలో వస్త్ర మిల్లులు ఆధిపత్యం చెలాయించాయి. గిరంగాన్ లేదా 'మిల్లుల గ్రామం' అని పిలువబడే ఈ ప్రాంతం 1930ల పారిశ్రామిక సంక్షోభంతో తీవ్రంగా ప్రభావితమైంది. మిల్లు మూసివేతలు లెక్కలేనన్ని కార్మికులు ,వారి కుటుంబాల జీవితాలను అస్తవ్యస్తం చేశాయి. ఈ కష్టాల మధ్య సమాజం బలం ,మార్గదర్శకత్వం కోసం గణేశుడిని పూజించడం మొదలు పెట్టారు ప్రజలు.

అప్పటినుండి ప్రతి ఏటా భక్తి, సాంప్రదాయాల కలయికగా దేశవ్యాప్తంగా జరుగుతోంది. లక్షల్లో భక్తులు ముంబైకి చేరుకొని విగ్రహ దర్శనం, మొక్కులు తీర్చేందుకు

వచ్చి ఆశీస్సులు పొందుతుంటారు. ఈ గణపతి మూర్తి నవసాచా గణపతి భక్తుల కోరికలు తీర్చే దేవుడు అనే భక్తి విశ్వాసంతో ప్రసిద్ధి చెందింది.

**ఈసారి ప్రత్యేకతలు**

డిజిటల్ లైవ్ దర్శనం, మండపం అలంకరణలు, భద్రతా ఏర్పాట్లు గణేష్ ఉత్సవాన్ని మరింత ప్రత్యేకంగా మార్చాయి. దేశ విదేశాలనుంచి దేశ విదేశాలనుంచి భక్తులు ఈ లాల్ బాగ్ ఛా గణేషుని దర్శించేందుకు వస్తుంటారు.

2025లో గణేష్ చతుర్థి ఆగస్ట్ 27న ప్రారంభమై సెప్టెంబర్ 6 వరకూ వేడుకలు ముగుస్తాయి. 2025 లాల్ బాగ్ ఛా రాజా ఫస్ట్ లుక్ విడుదలతో గణేష్ చతుర్థి ఉత్సవ సంబురాలు దేశవ్యాప్తంగా ప్రారంభమయ్యాయి.

## తెలంగాణకు ప్రత్యామ్నాయ పదం ఉస్మానియా యూనివర్సిటీ



**హైదరాబాద్ పెన్ పవర్:**సోమవారం ( ఆగస్టు 25 ) ఓయూలో విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడిన సీఎం రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. తెలంగాణకు ప్రత్యామ్నాయ పదం ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. పీవీ నరసింహారావు ఓయూ గడ్డ నుంచి ధిక్కార స్వరం వినిపించారని అన్నారు. ఓయూ అడ్డాగా కమ్యూనిస్టులు పోరాటం చేసారని.. తొలి తెలంగాణ ఉద్యమానికి నాయకత్వం వహించిన మర్రి చెన్నారెడ్డి, జైపాల్ రెడ్డి, గద్దర్ లను అందించిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు సీఎం రేవంత్.

తెలంగాణకు ఏ సమస్య వచ్చినా ఓయూ నుంచే చర్చ మొదలవుతుందని.. చదువుతో పాటు పోరాటాలు నేర్పిన గడ్డ ఉస్మానియా యూనివర్సిటీ అని అన్నారు. ఆనాడు రాజకీయ నాయకులు తమ రాజకీయ ప్రయోజనాల కోసం ప్రయత్నం చేశారని.. శ్రీకాంత చారి అమరుడైనా.. వారి కుటుంబానికి ఏమి చేయలేకపోయారని అన్నారు. దేశానికి లాయర్, డాక్టర్ కాకుండా IAS,IPS లను అందించిన గడ్డ ఉస్మానియా అని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ కళా విహీనంగా మారిందని.. తెలంగాణ సమాజానికి మెల్కొలిపే ఓయూను కాలగర్భంలో కలపాలని చూశారని మండిపడ్డారు సీఎం రేవంత్. దళిత బిడ్డను ఓయూ వీసీ గా నియమించామని.. తెలంగాణ సమాజానికి అందించే మేధా సంపత్తి ఓయూ నుంచే రావాలని అన్నారు సీఎం రేవంత్. యువ నాయకత్వం ఈ దేశానికి అవసరమని.. చైతన్యం ఉన్న యువకులను రాజకీయంగా ప్రోత్సహిస్తున్నామని అన్నారు.జూనియర్ కాలేజీల్లో, డిగ్రీ కాలేజీ విద్యార్థులు గంజాయి సేవిస్తున్నారని.. డ్రగ్స్ మహమ్మారి తెలంగాణ సమాజాన్ని పట్టి పీడిస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు సీఎం రేవంత్.

## జీడిమెట్లలో ప్రైవేట్ బస్సు బీభత్సం.. బైక్ పైకి దూసుకెళ్లింది..




హైదరాబాద్ జీడిమెట్లలో ప్రైవేట్ బస్సు బీభత్సం సృష్టించింది. రోడ్డుపై వెళ్తున్న బైక్ పైకి బస్సు దూసుకెళ్లడంతో బైకిస్ట్ కి తీవ్ర గాయాలయ్యాయి. సోమవారం ( ఆగస్టు 25 ) జరిగిన ఈ ఘటనకు సంబంధించి వివరాలిలా ఉన్నాయి.. జీడిమెట్ల పీఎస్ పరిధిలోని RDPL కంపెనీకి కాజిపల్లికి చెందిన ఓ ప్రైవేట్ బస్సు బీభత్సం సృష్టించింది. రోడ్డుపై వెళ్తున్న బైక్ ను ఢీకొట్టి పక్కనే ఉన్న కల్వర్టులోకి దూసుకెళ్లింది బస్సు.ండ్రైవర్ నిద్ర మత్తులో ఉండటమే ప్రమాదానికి కారణమని తెలుస్తోంది. ఈ ఘటనలో బైకిస్టు తలకు తీవ్ర గాయమయ్యింది.క్షతగాత్రుడిని ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తుండగా ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు తెలుస్తోంది. ఈ ఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# 20 ఏళ్లుగా కబ్జా.. జూబ్లీహిల్స్‌లో రూ.100 కోట్ల స్థలాన్ని కాపాడిన హైడ్రా





**హైదరాబాద్ పెన్ పవర్:**హైదరాబాద్ నగరంలో అత్యంత కాస్ట్?లీ ఏరియా జూబ్లీహిల్స్ లో కోట్ల రూపాయల విలువైన భూములు కబ్జాకు గురయ్యాయి. హైడ్రా ఏర్పడిన తర్వాత అటువంటి భూములను విడిపిస్తూ వస్తోంది. సోమవారం (ఆగస్టు 25) జూబ్లీహిల్స్ లో పలు ఆక్రమణలు తొలగించింది హైడ్రా. భారీ బందోబస్తు నడుమ జేసీబీల సహాయంతో అక్రమ నిర్మాణాలను తొలగించారు హైడ్రా అధికారులు. జూబ్లీహిల్స్ కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీకి ప్రజావసరాల కోసం ఉద్దేశించిన భూమి 20 ఏళ్లుగా కబ్జాలో ఉంది. ఉన్న భూమిని విడిపించింది హైడ్రా. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు ఆధారంగా విచారణ జరిపిన హైడ్రా అక్రమ నిర్మాణాలను తొలగించింది. మొత్తం వంద కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల స్థలాన్ని కాపాడారు హైడ్రా అధికారులు.

కోఆపరేటివ్ హౌసింగ్ సొసైటీ భూమిలో ఫేక్ ఇంటి నంబర్ క్రియేట్ చేసి నర్సరీ నడుపుతున్నాడు పిల్లా సత్యనారాయణ అనే వ్యక్తి. అతని పై జూబ్లీహిల్స్ పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. గతంలో జీహెచ్ఎంసీ పలుమార్లు స్వాధీనం చేసుకునే ప్రయత్నం చేసినా విఫలం అయ్యింది. హైకోర్టును ఆశ్రయించి తప్పుదారి పట్టించాడు సత్యనారాయణ. కోర్టులో స్టేటస్ కో వచ్చినా.. అక్రమ షెడ్లు నిర్మించి నర్సరీ నడిపిస్తున్నాడు. ప్రజావాణిలో వచ్చిన ఫిర్యాదు మేరకు విచారణ జరిపిన హైడ్రా.. అక్రమాలపై నోటీసులు జారీ చేసింది. హైడ్రా నోటీసులపై మళ్లీ హైకోర్టుకెళ్లిన సత్యనారాయణకు చుక్కెదురైంది. స్టేటస్ కో ను కొట్టేసి , హైడ్రా చర్యలకు అనుమతిచ్చింది కోర్టు.

దీంతో రంగంలోకి దిగిన హైడ్రా.. నర్సరీ మొక్కలను తరలించుకునే అవకాశం ఇచ్చి, షెడ్లను తొలగించింది. 100 కోట్ల రూపాయల విలువైన 2 వేల గజాల భూమిని కాపాడినట్లు హైడ్రా బోర్డులు ఏర్పాటు చేసింది.

# అందమైన ముఖం.. నిగనిగలాడే అందం కోసం టొమాటో ప్యాక్స్.. ఇంట్లోనే ట్రై చేయొచ్చు..!




**హైదరాబాద్ పెన్ పవర్:**ముఖంపై గ్లో రావాలంటే కాస్ట్? లీ క్రీములే వాడనవసరం లేదు. జస్ట్ కిచెన్ లో ఉండే టొమాటో చాలు... ముఖాన్ని అందంగా, మృదువుగా మారుస్తుంది. ఎప్పుడూ శ్రద్ధ పెడితేనే ఫేస్ ఎట్రాక్టివ్ గా ఉంటుంది. కానీ పార్లల్ లకు వెళ్లకుండా ఇంట్లోనే ఉంటున్నా బ్యాన్ పెరిగిపోతుంది. దీంతో ఫేస్ డల్ గా తయారవుతుంది. అయితే కాస్త టైం కేటాయిస్తే డల్ గా ఉన్న ముఖాన్ని గ్లో ఫేస్ గా మార్చుకోవచ్చు. ఇంట్లో ఎప్పుడూ దొరికే టొమాటో ప్యాక్స్ తో ముఖాన్ని అందంగా. మార్చుకోవచ్చు. టొమాటోతో ఫేస్ ప్యాక్ లు కామనే. కానీ దాంతో ఈ సారి మరికొన్ని మిక్స్ చేసి చూడండి. వారంలోనే రిజల్ట్ కనిపిస్తుంది.

**టొమాటో జ్యూస్ ప్యాక్..**

టొమాటో జ్యూస్ ఒక్కటే ఫేస్ కు అప్లై చేస్తే గ్లో అంతగా రాదు. కాని ఆ జూస్ లో కొన్ని పాలు, కొంచెం నిమ్మకాయ రసం వేయండి. ఈ ప్యాక్ ను ఫేస్? కు అప్లై చేసి అరగంట ఉంచాలి. తర్వాత ముఖాన్ని చల్లని నీటితో కడిగితే ముఖంపై కొత్త గ్లో కనిపిస్తుంది.

**టొమాటో, శెనగపిండి ప్యాక్...**

శెనగపిండి అన్నది మనం నలుగులో వాడుతుంటాం. అయితే ఈ సారి టొమాటాతో కలిపి ఫేస్ పై పెట్టండి. దీనికి కాస్త పెరుగును కూడా యాడ్ చేస్తే ఇంకా బెటర్ ఎందుకంటే ఈ మూడు చర్మంపై బాగా పనిచేస్తాయి. పెరుగులోని లాక్టిక్ యాసిస్, టొమాటోలో ఉండే సిట్రిక్, మాలిక్ యాసిడ్? లు స్క్రీన్ పై ఉన్న ట్యాన్ ను ఇట్టే పోగొడతాయి.

**కీర, టొమాటో ప్యాక్..**

మనకు సలాడ్ లో కనిపించే కీర ... టొమాటోలను తినడంతో పాటు.. ఈ సారి కొంచెం ముఖానికి కూడా అప్లై చేసి చూడండి. ఫేస్ లో అదిరిపోయే రేంజ్ కనిపిస్తుంది. టొమాటో, కీర రసాలను మిక్స్ చేసి ఫేస్ కు అప్లై చేయాలి. అరగంట తర్వాత క్లీన్ చేయాలి. ఇలాచేస్తే ముఖంపై ఉన్న ట్యాన్ పోతుంది.

**టొమాటో హనీ ప్యాక్..**

టొమాటో జ్యూస్ లో తేనె కలిపి..ముఖానికి మెడకు అప్లై చేయాలి. ఈ ప్యాక్ ఆరిన తర్వాత చల్లని నీళ్లతో కడగాలి. ఇలా చేయడం వల్ల చర్మానికి తగినంత తేమ అందుతుంది. దానివల్ల చర్మం మెరిసిపోతుంది.

# రోజుకు ఎన్ని గుడ్లు తినాలి.. ఎన్ని గుడ్లు తింటే ఆరోగ్యం



**హైదరాబాద్ పెన్ పవర్:**ఎక్స్ పర్ట్స్ స్టడీ ప్రకారం.. ఒక రోజులో సాధారణంగా 300 మిల్లీగ్రాముల కొలెస్ట్రాల్ కంటే ఎక్కువ తినకూడదు. ఒక గుడ్డులో 373 మిల్లీ గ్రాముల కొలెస్ట్రాల్ ఉంటుంది. కాబట్టి.. గుండె సమస్యలున్నవాళ్లు గుడ్డును తినడం మంచిదా కాదా.. తింటే రోజుకు ఎన్ని గుడ్లు తినాలి? బరువు పెరగాలనుకునేవారు ఎన్ని గుడ్లు తింటే ఆరోగ్యం?.. అనే ప్రశ్నలకు సమాధానాలేంటో తెలుసుకుందాం..

చిన్న పిల్లల నుంచి పెద్దవాళ్ల వరకు అందరూ గుడ్డును ఇష్టంగా తింటారు. ఉడికించిన గుడ్డును బ్రెడ్? తో కలిపి టోస్ట్ గా, పలావ్? లలో.. బేకరీ ఐటమ్స్ రకరకాలుగా వాడతాం. కోడి గుడ్డులో బోలెడన్ని ప్రొటీన్లు, విటమిన్లు, ఖనిజాలు, యాంటీఆక్సిడెంట్లు, పాస్ఫరస్, అయోడిన్, సెలీనియం, ఐరన్, జింక్, ఉంటాయి. ఇవి పలు రకాలు అనారోగ్య సమస్యలు దగ్గరకు రాకుండా చేయడంలో సాయపడతాయి. అందుకే.. పిల్లలు, గర్భిణులు, అథ్లెట్లు, బరువు పెరగాలనుకునేవాళ్లు గుడ్లను తప్పనిసరిగా తింటారు. అయితే, గుడ్లలో ఉండే పోషకాలు శరీరానికి మేలు చేసేవే కదా అని అతిగా తింటే నష్టమే అని ఎక్స్ పర్ట్స్ చెప్తున్నారు.

### రోజుకు ఒక గుడ్డు బెటర్

పిల్లల నుంచి పెద్దల వరకు, పేషెంట్లు, గర్భిణులు ఇలా ఎవరైనా సరే... రోజుకు ఒక గుడ్డు తినడం వల్ల ఎలాంటి ప్రమాదం లేదని ఒక సంస్థ నిర్వహించిన మూడు ఇంటర్నేషనల్ స్టడీల అనాలిసిస్ లో వెల్లడైంది. 21 దేశాల్లో, ఒక లక్షా 46 వేల మందిని స్టడీ చేసి ఈ రిపోర్టు తయారు చేశారు. ఇందులో రోజుకు ఒకటి లేదా అంతకంటే తక్కువ గుడ్డును తినేవారు ఎటువంటి సైడ్ ఎఫెక్ట్స్ బారిన పడలేదని ఎక్స్ పర్ట్స్ గుర్తించారు. అయితే బరువు పెరగాలనుకున్న వాళ్లు మాత్రం రోజుకు మూడు వరకు గుడ్లు తినొచ్చు. డయాబెటిస్, హార్ట్ ప్రాబ్లమ్స్ ఉన్నవాళ్లు మాత్రం జాగ్రత్తగా ఉండాల్సిందేనని, రోజుకు ఒకటి కంటే ఎక్కువ గుడ్లను తింటే ప్రమాదమని సర్వేలో తేలింది. గుండె జబ్బులున్నవాళ్లు రోజుకు తినే గుడ్ల సంఖ్య ఎంత పెరిగితే ముప్పు కూడా అంతే పెరుగుతుందని తేల్చారు.

### హార్ట్ ప్రాబ్లమ్స్ ఉన్నవారు జాగ్రత్త

రోజుకు ఒక గుడ్డు తినడం పూర్తిగా ఆరోగ్యకరమని, షుగర్.. గుండె సమస్యలను డెవలప్ చేయడంలో ఇది ఎలాంటి ప్రభావం చూపదని ఎక్స్ పర్ట్స్ చెప్తున్నారు. అంటే... షుగర్, గుండె సమస్యలున్న పేషెంట్లు కూడా రోజుకు ఒక గుడ్డును తినొచ్చని చెప్తున్నారు. నిజానికి కొంతమంది రోజుకు రెండు మూడు... గుడ్లు తింటుంటారు. అలాంటి వారిలో బరువు పెరగాలనుకునే వారికయితే ఎలాంటి ప్రమాదం లేదని, షుగర్.. గుండె సమస్యలున్నవారిపై మాత్రం ఎఫెక్ట్ పడుతుందని చెప్తున్నారు..

# (27న) స్కూల్స్, కాలేజీలు, బ్యాంకులు, ఆఫీసులు అన్నీ సెలవు




**హైదరాబాద్ పెన్ పవర్:** 2025, ఆగస్ట్ 27వ తేదీ నుంచి దేశంలో వినాయక చవితి ఉత్సవాలు మొదలు కానున్నాయి. వినాయక చవితి వేడుకలకు తెలంగాణతో పాటు యావత్ దేశం ముస్తాబవుతోంది. వినాయక చవితిని పురస్కరించుకుని ఆగస్ట్ 27వ తేదీన తెలంగాణ ప్రభుత్వం సెలవు ప్రకటించింది. దీంతో రాష్ట్రంలోని స్కూల్స్, కాలేజీలు, బ్యాంకులు, ఆఫీసులు అన్నీ ఎల్లుండి ( 2025, ఆగస్ట్ 27) బంద్ కానున్నాయి. మరోవైపు.. హైదరాబాద్?తో పాటు తెలంగాణ వ్యాప్తంగా అప్పుడే వినాయక చవితి హడావిడి మొదలైపోయింది. గల్లీ గల్లీలో వినాయకుడి కోసం మండపాలు ఏర్పాటు చేయడంతో పండగ వాతావరణం నెలకొంది. గణనాథుడి విగ్రహాలను మండపాలకు తరలిస్తుండటం తో సందడి నెలకొంది. మరోవైపు తెలంగాణలో గణేష్ మండపాల నిర్వాహకులకు ప్రభుత్వం శుభవార్త చెప్పింది. వినాయక చవితి సందర్భంగా ఏర్పాటు చేసే గణేష్ మండపాలకు, దసరా సందర్భంగా ఏర్పాటు చేసే దుర్గా మాత మండపాలకు ఉచిత విద్యుత్ ఇవ్వాలని నిర్ణయించినట్లు ప్రభుత్వం ప్రకటించింది. మండపాలను తాత్కాలికంగా మాత్రమే ఏర్పాటు చేసుకోవాలని, విద్యుత్, అగ్ని ప్రమాదాలు జరగకుండా భద్రతా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు పోలీసులు ఇప్పటికే స్పష్టం చేసిన సంగతి తెలిసిందే.

మండపాల వద్ద ఇసుక సంచులు, నీటి డ్రమ్ములు ఏర్పాటు చేసుకోవాలని పోలీసులు సూచించారు. పీవోపీ విగ్రహాలు కాకుండా మట్టి విగ్రహాలను పెట్టి పర్యావరణానికి పరిరక్షణకు కృషి చేయాలన్నారు. నిమజ్జన చివరి రోజున రద్దీని తగ్గించేందుకు మూడు లేదా 5, 7రోజున నిమజ్జనం చేసుకునే విధంగా ప్లాన్ చేసుకోవాలన్నారు. ఫిట్ నెస్ ఉన్న వాహనాలను మాత్రమే నిమజ్జనానికి ఉపయోగించాలన్నారు. ముందస్తు అనుమతులతో మాత్రమే సౌండ్ సిస్టమ్ ఏర్పాటు చేసుకోవాలని, డీజేలకు అనుమతి లేదన్నారు. మతపరమైన ప్రదేశాల వద్ద జెండాలు, పోస్టర్లు, బ్యానర్లు ఉంచకూడదని, రద్దీగా ఉండే ప్రాంతాల్లో డ్రోన్?లు నిషేధమని స్పష్టం చేశారు. విరాళాలు స్వచ్ఛందంగా మాత్రమే తీసుకోవాలన్నారు. అలాగే మండలాల వద్ద మద్యం సేవించడం, జూదం వంటి ఇతర చట్టవిరుద్ధ కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హెచ్చరించారు. 10వ రోజు నిమజ్జనంతో పాటు మిలాద్?-ఉన్ -నబీ ఉండడంతో శాంతిభద్రతలపై పోలీసు సిబ్బంది ప్రత్యేక దృష్టి పెట్టాలని ఆదేశించారు.

# మహేందర్ రెడ్డి గురించి పచ్చి నిజాలు బయటపెట్టిన స్వాతి చెల్లెలు..





**హైదరాబాద్ పెన్ పవర్:**ఆదివారం ( ఆగస్టు 24 ) హైదరాబాద్ మేడిపల్లి స్వాతి హత్య కేసు కలకలం రేపిన సంగతి తెలిసిందే. స్వాతిని గొంతు నులిమి చంపిన భర్త మహేందర్ రెడ్డి.. యాక్సా బ్లేడుతో స్వాతి శరీరాన్ని ముక్కలు ముక్కలుగా నరికి.. శరీర భాగాలను మూసీ నదిలో పడెయ్యడంతో పోలీసులు సైతం షాకయ్యారు. ఈ క్రమంలో మహేందర్ రెడ్డి గురించి సంచలన విషయాలు బయట పెట్టింది స్వాతి చెల్లెలు శ్వేత. మహేందర్ రెడ్డి పెద్ద సైకో అని.. స్వాతితో తరచూ గొడవపడేవాడని తెలిపింది. మహేందర్ రెడ్డితో గొడవపడి స్వాతి హాస్టల్ కి వెళ్లే ఉండేదని.. కొన్ని రోజుల తర్వాత మహేందర్ స్వాతిని ఇంటికి తీసుకెళ్లినట్లు తెలిపింది. స్వాతి హత్యకు కొద్దిరోజుల ముందు మహేందర్ తాను ఉండే హాస్టల్ దగ్గరికి వచ్చి కలిశాడని.. ఈ విషయం స్వాతికి చెప్పొద్దని అన్నాడని తెలిపింది శ్వేత. తాము గొడవ పడుతున్న విషయం గురించి అమ్మ నాన్నలకు చెప్పొద్దని స్వాతి తనతో చెప్పినట్లు తెలిపింది శ్వేత. మహేందర్ చాలాసార్లు స్వాతి కొట్టి హింసించేవాడని.. ఈ విషయాలు ఇంట్లో చెప్పకుండా ఒక్కటే భరించిందని తెలిపింది. మహేందర్ కి ఉరి శిక్ష వేయాలని.. లేకుంటే తమ కుటుంబం అంతా ఆత్మహత్య చేసుకుంటామని అంటోంది స్వాతి చెల్లెలు. మహేందర్ నుంచి తన తండ్రికి ప్రాణహాని ఉందని.. తన తండ్రిపై కక్ష పెట్టుకున్న మహేందర్ చంపడానికి కూడా వెనుకాడడు అని అంటోంది శ్వేత. ఇదిలా ఉండగా.. స్వాతి హత్య కేసుతో కామారెడ్డిగూడ రగిలిపోతోంది.

మహేందర్ రెడ్డి తీరుపై ఆగ్రహంతో మండిపడుతున్నారు గ్రామస్థులు. మహేందర్ రెడ్డి కుటుంబసభ్యులు ఇప్పటికే ఊరు వదిలి వెళ్లిపోయినట్లు సమాచారం.గ్రామంలోకి మహేందర్ కుటుంబ సభ్యులను రానివ్వమంటున్నారు గ్రామస్తులు. కామారెడ్డిగూడ ప్రస్తుతం పోలీసుల పహారాలో ఉంది.

స్వాతి మొండెం ఉండగా.. తల, చేతులు పూర్తి భాగాలతోనే స్వాతి మృతదేహం అప్పగించాలని కుటుంబ సభ్యులు డిమాండ్ చేస్తున్నారు. లేని పక్షంలో మృతదేహం తీసుకు వెళ్లేది లేదని అంటున్నారు స్వాతి కుటుంబ సభ్యులు.

# చల్లబడ్డ బంగారం ధరలు, వెయ్యి పెరిగిన కేజీ వెండి..



హైదరాబాద్ పెన్ పవర్:శ్రావణమాసం ముగిసింది, దింతో పెళ్లిళ్ల సీజన్ కూడా అయిపోయింది. నిన్న మొన్నటి దాకా పెరుగుతూ, తగ్గుతూ వస్తున్న బంగారం ధరలు నేడు కాస్త చల్లబడ్డాయి. బంగారం, వెండి కొనేందుకు ప్లాన్ చేస్తున్నవాళ్లు ఇలాంటి సమయంలో షాపింగ్ చేసుకోవచ్చు. మరోవైపు బంగారం ధర తులానికి లక్షకి పైగానే పరుగులుపెడుతుంది. గత 10 రోజుల్లో ఆభరణాలు కొనేందుకు పండుగ సీజన్లో డిమాండ్ పెరుగుతుందని మార్కెట్ అంచన వేసినప్పటికీ బంగారం ధరలు దాదాపు 0.4% తగ్గాయి.

నేడు 25 ఆగష్టు సోమవారం రోజున 10 గ్రాముల 24క్యారెట్ల బంగారం ధర రూ.110 తగ్గి రూ.1 లక్ష 151, 22క్యారెట్ల బంగారం 10 గ్రాముల ధర రూ.100 తగ్గి రూ.93 వేల 050, 18క్యారెట్ల బంగారం 10గ్రాముల ధర రూ.75 తగ్గి రూ.76 వేల140, అలాగే గ్రాము వెండి ధర రూ.1 పెరిగి, కేజీకి వెయ్యి పెరిగి రూ.1 లక్ష 21 వేల వద్ద ఉంది.

**దేశంలోని ప్రముఖ నగరాల్లో :**

చెన్నైలో 24 క్యారెట్ల ధర రూ.1 లక్ష 1 వెయ్యి 510, 22 క్యారెట్ల ధర రూ.93వేల050, 18 క్యారెట్ల ధర రూ. 77వేలు

ముంబైలో 24 క్యారెట్ల ధర రూ.1 లక్ష 1వెయ్యి 510, 22 క్యారెట్ల ధర రూ.93వేల050, 18 క్యారెట్ల ధర రూ.76వేల140

ఢిల్లీలో 24 క్యారెట్ల ధర రూ.1లక్ష 1 వెయ్యి 660 , 22 క్యారెట్ల ధర రూ.93వేల200,18 క్యారెట్ల ధర రూ. 76వేల260

కోల్కతాలో 24 క్యారెట్ల ధర రూ.1 లక్ష 1 వెయ్యి 510, 22 క్యారెట్ల ధర రూ.93వేల050, 18 క్యారెట్ల ధర రూ. 76వేల140

బెంగళూరులో 24 క్యారెట్ల ధర రూ.1 లక్ష 1 వెయ్యి 510, 22 క్యారెట్ల ధర రూ.93వేల050, 18 క్యారెట్ల ధర రూ.76వేల140

కేరళలో 24 క్యారెట్ల ధర రూ.1లక్ష 1 వెయ్యి 510, 22 క్యారెట్ల ధర రూ.93వేల050, 18 క్యారెట్ల ధర రూ.76వేల140

**తెలుగు రాష్ట్రాల్లో 24 క్యారెట్ల బంగారం ధర :**

వరంగల్లో రూ.1లక్ష1వెయ్యి 510,
నిజామాబాద్లో రూ.1లక్ష1వెయ్యి510,
ఖమ్మంలో రూ.1లక్ష1వెయ్యి510
అమరావతిల్లో రూ.1లక్ష1వెయ్యి660
గుంటూరుల్లో రూ.1లక్ష1వెయ్యి660
నెల్లూరుల్లో రూ.1లక్ష1వెయ్యి660
కాకినాడల్లో రూ1లక్ష1వెయ్యి660
తిరుపతిల్లో రూ.1లక్ష1వెయ్యి660
కడపల్లో రూ.1లక్ష1వెయ్యి660
అనంతపురంల్లో రూ.1లక్ష1వెయ్యి660
హైదరాబాద్లో రూ.1లక్ష1వెయ్యి510,

**22 క్యారెట్ల బంగారం ధర :**

వరంగల్లో రూ.93వేల050,
నిజామాబాద్లో రూ.93వేల050
ఖమ్మంలో రూ.93వేల050
అమరావతిల్లో రూ93వేల050
గుంటూరుల్లో రూ.93వేల050
నెల్లూరుల్లో రూ.93వేల050
కాకినాడల్లో రూ.93వేల050
తిరుపతిల్లో రూ.93వేల050
కడపల్లో రూ.93వేల050
అనంతపురంల్లో రూ.93వేల050
హైదరాబాద్లో రూ.93వేల050,

# ఢిల్లీలో మెట్రో రైలు ఛార్జీలు పెరిగినయ్..
# హైదరాబాద్‌తో పోల్చితే.. ఎక్కువా..? తక్కువా..?






హైదరాబాద్ పెన్ పవర్: దేశ రాజధాని ఢిల్లీలో 2017 తర్వాత మరోసారి మెట్రో రైలు ఛార్జీలు పెరిగాయి. ఎనిమిదేళ్ల తర్వాత ఢిల్లీలో మెట్రో రైలు ఛార్జీలు పెంచడం గమనార్హం. ఆగస్ట్ 25 (సోమవారం) నుంచి ఢిల్లీ మెట్రో రైళ్లలో పెంచిన టికెట్ ధరలు అమల్లోకి వస్తాయని ఢిల్లీ మెట్రో రైల్ కార్పొరేషన్ 'ఎక్స్'లో ట్వీట్ చేసింది. దూరాన్ని బట్టి ఒక రూపాయి నుంచి నాలుగు రూపాయల వరకూ మెట్రో రైలు ఛార్జీలను ఢిల్లీ మెట్రో పెంచింది. 0-2 కిలోమీటర్ల వరకూ నిన్నటి దాకా 10 రూపాయలు ఉండగా, ఇకపై 11 రూపాయలు, 2-5 కిలోమీటర్లకు 20 రూపాయలు ఉండగా 21 రూపాయలు, 5-12 కిలోమీటర్లకు ఇన్నాళ్లు 30 రూపాయలు ఉండగా ఇకపై 32 రూపాయలు, 12-21 కిలోమీటర్లకు 40 రూపాయలు ఉండగా 43 రూపాయలకు, 21-32 కిలోమీటర్లకు 50 రూపాయల నుంచి 54 రూపాయలు, 32 కిలోమీటర్లకు మించి దూరం ఉంటే 60 నుంచి 64 రూపాయలకు ఢిల్లీ మెట్రో రైల్ టికెట్ ఛార్జీలను పెంచారు.

ఒక్కముక్కలో చెప్పాలంటే.. ఢిల్లీలో మెట్రో రైలు టికెట్ ధరలు పెంచాక మినిమమ్ ఛార్జ్ 11 రూపాయలు, అత్యధిక ఛార్జీ 64 రూపాయలు. అయితే.. స్మార్ట్ కార్డ్స్?తో ఢిల్లీ మెట్రోలో ప్రయాణం చేసే వారికి టికెట్ రేట్ల పెంపుతో సంబంధం లేకుండా గతంలో మాదిరిగానే 10 శాతం డిస్కౌంట్ లభిస్తుందని ఢిల్లీ మెట్రో స్పష్టం చేసింది. ఢిల్లీలో ఎయిర్?పోర్ట్ ఎక్స్?ప్రెస్ లైన్?లో ప్రయాణం చేసేవారికి 5 రూపాయల దాకా టికెట్ ధరపై పెంపు ఉంటుందని ఢిల్లీ మెట్రో తెలిపింది. హైదరాబాద్ మెట్రోలో హయ్యెస్ట్ ఛార్జీ 69 రూపాయలు కావడం గమనార్హం.

**హైదరాబాద్ మెట్రో రైలు ధరల వివరాలు:**

రెండు కిలోమీటర్ల వరకు 11 రూపాయలు
2 నుంచి 4 కిలోమీటర్ల వరకు 17 రూపాయలు
4 నుంచి 6 కిలోమీటర్ల వరకు 28 రూపాయలు
6 నుంచి 9 కిలోమీటర్ల వరకు 37 రూపాయలు
9 నుంచి 12 కిలోమీటర్ల వరకు 47 రూపాయలు
12 నుంచి 15 కిలోమీటర్ల వరకు 51 రూపాయలు
15నుంచి 18 కిలోమీటర్ల వరకు 56 రూపాయలు
18నుంచి 21 కిలోమీటర్ల వరకు 61 రూపాయలు
21 నుంచి 24 కిలోమీటర్ల వరకు 65 రూపాయలు
24 నుంచి ఆపై కిలోమీటర్ల కు 69 రూపాయలు

## మండపానికి తీసుకెళ్తుండగా.. కిందపడ్డ భారీ గణపతి విగ్రహం



హైదరాబాద్ పెన్ పవర్: మరో రెండు రోజుల్లో హైదరాబాద్ లోని ప్రతీ గల్లీలో గణనాథుడు కొలువు కానున్నారు. ఇప్పటికే చాలా చోట్ల వినాయక విగ్రహాలను మండపాలకు తరలిస్తున్నారు నిర్వాహకులు. రోడ్లపైన భారీగా ట్రాఫిక్ జామ్ అవుతోంది. కొన్ని చోట్ల వినాయక విగ్రహాలను తీసుకెళ్తుండగా ప్రమాదాలు జరుగుతున్నాయి. ( ఆగస్టు 25) వినాయక చవితిరోజున ప్రతిష్టించేందుకు కొందరు వాహనంపై తీసుకెళ్తున్న భారీ వినాయక విగ్రహం హిమాయత్నగర్ స్ట్రీట్ నంబర్ 5లో అదుపు తప్పి రోడ్డుపై పడిపోయింది. దాంతో పలు బైక్లు ధ్వంసమయ్యాయి. ఎవరి ఎలాంటి గాయాలు కాకపోయినా వాహనదారులకు ఇబ్బంది కలిగింది. దాంతో జీహెచ్ ఎంసీ సిబ్బంది క్రేన్ సాయంతో విగ్రహాన్ని తొలగించారు. పోలీసులు ట్రాఫిక్ ను పునరుద్ధరించారు.

## సీతాఫలాలు కోసుకుందామని అడవిలోకి తీసుకెళ్లి... భార్యను హత్య చేసిన భర్త

**రాంగ్ నంబర్ ద్వారా పరిచయం... ఆపై ప్రేమ వివాహం**
**భార్య ఫోన్ కాల్స్‌పై అనుమానంతో తరచూ గొడవలు**
**సోమశిలకు వెళదామని చెప్పి అడవిలోకి తీసుకెళ్లిన భర్త**
**గొంతు నులిమి, కత్తితో పొడిచి దారుణ హత్య**
**పెట్రోల్ పోసి నిప్పంటించి, పోలీసుల ఎదుట లొంగుబాటు**
**నాగర్‌కర్నూల్ జిల్లాలో వెలుగు చూసిన దారుణ ఘటన**

హైదరాబాద్ పెన్ పవర్:భార్య ఎవరితోనో తరచూ ఫోన్‌లో మాట్లాడుతోందన్న అనుమానం ఓ భర్తను కిరాతకుడిగా మార్చింది. ప్రేమించి పెళ్లి చేసుకున్న భార్యనే అత్యంత దారుణంగా హతమార్చాడు. సోమశిలకు వెళదామని నమ్మించి అడవిలోకి తీసుకెళ్లి, గొంతు నులిమి, కత్తితో పొడిచి, ఆపై పెట్రోల్ పోసి నిప్పంటించాడు. నాగర్‌కర్నూల్ జిల్లాలో వెలుగు చూసిన ఈ దారుణ ఘటన స్థానికంగా తీవ్ర కలకలం రేపింది.

పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. లింగాల మండలం రాయవరం గ్రామానికి చెందిన శ్రీశైలంకు, మహబూబ్‌నగర్ జిల్లా దేవరకద్ర మండలం గోటూర్‌కు చెందిన శ్రావణి (27)కి రాంగ్ నంబర్ ద్వారా పరిచయం ఏర్పడింది. అది ప్రేమగా మారి 2014లో ఇద్దరూ వివాహం చేసుకున్నారు. వీరికి ఒక బాబు, ఒక పాప ఉన్నారు. అయితే, పెళ్లయిన కొంతకాలానికే శ్రావణి తన అక్క భర్తతో వెళ్లిపోయింది. ఏడాది క్రితం తిరిగి రావడంతో శ్రీశైలం ఆమెను మళ్లీ చేరదీశాడు.అయితే అప్పటి నుంచి శ్రావణి ప్రవర్తనలో మార్పు రాలేదని, ఎవరితోనో ఫోన్‌లో మాట్లాడటం, చాటింగ్ చేయడం శ్రీశైలం గమనించాడు. ఈ విషయమై ఇద్దరి మధ్య తరచూ గొడవలు జరిగేవి. పద్ధతి మార్చుకోవాలని భర్త ఎన్నిసార్లు చెప్పినా ఆమె వినకపోవడంతో, ఆమెను అంతమొందించాలని నిర్ణయించుకున్నాడు.పథకం ప్రకారం, సోమశిలకు వెళ్దామని చెప్పి శ్రావణిని బైక్‌పై ఎక్కించుకున్నాడు. మార్గమధ్యలో పెద్దకొత్తపల్లి మండలం సాతాపూర్ సమీపంలో సీతాఫలం పండ్లు ఉన్నాయని చెప్పి ఆమెను అడవిలోకి తీసుకెళ్లాడు. అక్కడ ఆమె చున్నీతోనే మెడకు బిగించి గొంతు నులిమాడు. అనంతరం వెంట తెచ్చుకున్న కత్తితో పలుమార్లు పొడిచి చంపేశాడు. ఆ తర్వాత పెట్రోల్ పోసి నిప్పంటించి అక్కడి నుంచి పారిపోయాడు.మరోవైపు, తన కూతురు కనిపించడం లేదంటూ శ్రావణి తండ్రి పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు విచారణ మొదలుపెట్టిన కొద్దిసేపటికే శ్రీశైలం తానే పోలీసుల ఎదుట లొంగిపోయి నేరాన్ని అంగీకరించాడు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# గణపతి నవరాత్రి పూజల విశిష్టత.. ఏ రోజు ఏ అవతారాన్ని పూజించాలి..



**హైదరాబాద్ పెన్ పవర్:**దేశ వ్యాప్తంగా ప్రతి పల్లెలో వినాయక నవరాత్రులు వైభవంగా జరుగుతాయి ఈ ఉత్సవాలను ఆర్భాటంగా చేయడం కన్నా, శాస్త్రీయంగా నిర్వహించడం వల్ల ఏకదంతుడి అనుగ్రహం లభిస్తుంది. గణపతి నవరాత్రుల్లో ఏ రోజు ఏ అవాతర వినాయకుడిని ఆవాహన చేయాలి... దాని విశిష్టత ఏంటి.. అనే విషయాలను పూర్తిగా తెలుసుకుందాం....

ఒకటవ రోజు ( భాద్రపద శుద్ధ చవితి) ఆగస్టు 27 : ఆ ఆరోజున వినాయక నవరాత్రిళ్లు ప్రారంభమవుతాయి. వరాలు కురిపించే వరసిద్ధి వినాయకుడిని పూజించాలి. మొదటి రోజున స్వామికి ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పించాలి. వినాయకుడిని పూజించిన తరువాత శమంతక ఉపాఖ్యానం కథ వినాలి. చవితినాటి చంద్రుడిని చూసినవారికి నీలాపనిందలు కలుగుతాయన్న శాపం నుంచి బయటపడటం కోసం ఈ కథ చదువుకుని అక్షతలు తలమీద వేసుకోవాలి. అక్షతలను మనమే ధరించాలి తప్ప, భగవంతుడిపై వేయకూడదు. కేవలం నవరాత్రి ఉత్సవాల్లో మొదటి రోజు ఈ కథను వింటే సరిపోతుందని పండితులు చెబుతున్నారు. 2వ రోజు(భాద్రపద శుద్ధ పంచమి) ఆగస్టు 28: వినాయక నవరాత్రిళ్లలో రెండవ రోజు వికట వినాయకుడిని పూజించాలి. లంబోదరశ్చ వికటో.. విఘ్నరాజో గణాధిప: ' అని వినాయకుడి షోడశ నామాలను స్మరించాలి. స్వామిని వికట వినాయకునిగా ఆవాహన చేసి పూజలు చేసి అటుకులను నైవేద్యంగా సమర్పించాలి. 3వ రోజు (భాద్రపద శుద్ధ షష్ఠి) ఆగస్టు 29... వినాయక నవరాత్రి ఉత్సవాల్లో మూడో రోజున లంబోదర అవతారాన్ని ఆవాహన చేసిన పూజ చేయాలి. లంబోదర వినాయకుడిని పూజించి పేలాలను నైవేద్యంగా సమర్పించాలి. క్రోధాసురుడిని వధించిన లంబోదరుడిని మూడోనాడు షోడశోపచారాలతోనూ, అష్టోత్తర శతనామావళితో గానీ, సహస్ర నామావళితోనూ పూజించాలి..

4వ రోజు (భాద్రపద శుద్ధ సప్తమి)ఆగస్టు 30 .. వినాయక నవరాత్రిళ్లలో నాలుగోరోజున గణపతిని గజానన వినాయకుడిగా పూజించాలి. లోభాంతకుడయిన గజాననుడికి చెరకుగడను నివేదన చేయాలి. లోభాసురుడు శివుడి గురించి తీవ్రమైన తపస్సు చేసి అజేయ వరాలు పొందుతాడు. దుష్టబుద్ధితో మునిగణాన్ని పీడిస్తే వారు రైభ్యుడనే మునిని ఆశ్రయిస్తారు. ఆయన గజానన వినాయకుడిని ప్రార్థించమన్నాడు. వారు అలా చేయగా గజాననుడు అనుగ్రహిస్తాడు.

5వ రోజు ( భాద్రపద శుద్ధ అష్టమి) ఆగస్టు 31: గణపతి నవరాత్రిళ్లలో ఐదవరోజున మహోదర వినాయకుడిని పూజించి నివేదనగా కొబ్బరి కురిడిని సమర్పించాలి. శుక్రాచార్యునికి మోహాసురుడనే ప్రియశిష్యుడు ఉండేవాడు. గురువు అతనికి సూర్యోపాసన విధానం తెలిపి, మహాశక్తిమంతుడిని చేశాడు. అతను మదిర అనే రాక్షసకన్యను పెండ్లాడతాడు. మూషికాసురుడు మోహాసురుడిని గణపతితో యుద్ధం చేయడానికి ప్రేరేపిస్తాడు. ముందుగా తన చెరనుంచి గంధర్వ వనిత చిత్రాంగిని విడిపించినందువల్ల ఆ గంధర్వలోకాన్ని మోహంలో ముంచేయాల్సిందిగా చెబుతాడు. సాటి గంధర్వులతో ప్రవాళ క్షేత్రానికి వెళ్లి, ప్రవాళ గణపతిని పూజిస్తాడు. గణపతి వారందరికీ ధైర్యం చెప్పి తన మాయాశక్తితో మోహాసురుడి ముందు నిలిచాడు. భ్రాంతి తొలగిన మోహాసురుడు మహోదర గణపతి పాదాలపై పడతాడు.

6వ రోజు (భాద్రపద శుద్ధ నవమి) సెప్టెంబర్? 1 : ఏకదంత వినాయకుడిని గణపతి నవరాత్రి ఉత్సవాల్లో ఆరవరోజున పూజించి నువ్వులు/ నువ్వులతో చేసిన పదార్థాలను నైవేద్యంగా సమర్పించాలి. దేవతలు, రుషులకు అభయమిచ్చి ఏకదంతుడు సింహ వాహనాన్ని అధిరోహిస్తాడు. మదాసురునితో పోరుకు నిలిచాడు. సింహం ఆ అసురునిపై లంఘించి, వాడి గొంతును నోట కరుచుకుంటుంది. ఏకదంతుడు తన పాదాన్ని అసురుడి గుండెపై మోపాడు. ఆ పాదస్పర్శతో మదాసురుడి మదం అణగి ఏకదంత గణపతిని శరణువేడాడు. గణపతి వాడికి అభయమిచ్చి, ధర్మ విరుద్ధంగా ప్రవర్తించవద్దని బుద్ధిచెప్పి, పాతాళానికి పంపుతాడు.

7వ రోజు( భాద్రపద శుద్ధ దశమి) సెప్టెంబర్? 2 : వక్రతుండ వినాయకుడిని ఏడవరోజు పూజించి అరటి పండ్లతో పాటు ఇతర రకాల పండ్లను నైవేద్యంగా సమర్పించాలి. మూషికాసురుడు మత్సరాసురుడిని గణపతిపై పోరుకు ప్రోత్సహిస్తాడు. ఆ అసురుడు సింహరూపం పొంది, గణపతి మీదికి దూకగా వినాయకుడు తన దేహాన్ని విపరీతంగా పెంచాడు. తన తొండంతో మత్సర సింహాన్ని చుట్టి ఎత్తి గిరగిరా తిప్పి నేలకు కొట్టేంతలో ఆ అసురుడు గణపతిని శరణు వేడుతాడు.

8వరోజు (భాద్రపద శుద్ధ ఏకాదశి)సెప్టెంబర్? 3 : విఘ్నరాజ వినాయకుడిని ఎనిమిదవరోజు పూజించి సత్తుపిండిని నైవేద్యం పెట్టాలి. విఘ్నరాజ గణపతిగా సాక్షాత్కరించిన వినాయకుడు తన వక్రతుండాన్ని బాగా పెంచి, ముల్లోకాలలో వ్యాపించిన మమతాసురుడి విష వాయువులను పీల్చేశాడు. విఘ్నరాజ గణపతి ఉచ్ఛ్వాసల ప్రభావానికి మమతాసుర సర్పంకూడా తొండంలో చొరబడింది. దానిని తన నడుము చుట్టూ చుట్టి బంధించాడు గణపతి.

గట్టిగా బిగించడంతో మమతా సర్పపు పొలుసులు నుగ్గు కాగా కోరలు ఊడిపడి రక్తధారలు కారజొచ్చాయి. అసురుడు, 'గణేశా! శరణు. నీకు సోదరుడను. ప్రాణభిక్ష పెట్టు' అంటూ ప్రాధేయపడటంతో గణపతి కరుణించాడు.

9వ రోజు (భాద్రపద శుద్ధ ద్వాదశి) సెప్టెంబర్? 4 : ధూమ్రవర్ణ వినాయకుడిని చివరి రోజు తొమ్మిదవ రోజు ఆవాహన చేసి అర్చించి.. నేతి అప్పాలను నివేదనగా సమర్పించాలి. . ధూమ్రవర్ణ గణేశుడు తన చేతిలోని పాశాన్ని అహంకారునిపై ప్రయోగిస్తాడు. దానితో ఆ రాక్షసుడి శక్తి నశించి, స్వామి శరణాగతుడయ్యాడు. గణేశుని అర్చించే వారి జోలికి రానని చెప్పి, ధూమ్రవర్ణ వినాయకుడి ఆదేశంతో పాతాళ లోకానికి వెళ్లిపోతాడు.

# మీ ఇంట్లో వినాయకుడిని ఇలా డెకరేట్ చేయండి.. లుక్ అదిరిపోద్ది..

**హైదరాబాద్ పెన్ పవర్:**వినాయక చవితి హడావిడి మొదలైపోయింది. ఏ వంటలు చేయాలి? ఎలాంటి విగ్రహం తెచ్చుకోవాలి? అనే డిస్కషన్స్ స్టార్ట్ అయిపోయాయి. బొజ్జ గణపయ్య మండపాన్ని అందరూ అలంకరించే దానికంటే డిఫరెంట్? గా చేయాలి అనుకుంటారు చాలామంది. అందుకే, ఈ సారి బుల్లి గణపయ్య పీఠాన్ని రొటీన్? కాకుండా ఇలా చక్కగా తీర్చిదిద్దండి.

గో గ్రీన్: చాలా ఏండ్ల నుంచి ...గో గ్రీన్ గణేశ....క్యాంపెయిన్ నడుస్తోంది. అందుకు, ఈమధ్య మట్టి వినాయకుడిని పూజిస్తున్నారు. అలానే ఆ మట్టి గణపయ్యను ఉంచే పీఠాన్ని కూడా చక్కగా గ్రీన్? తో నింపేయాలి. ఇనోడోర్ ప్లాంట్స్? తో గణపతి పీఠాన్ని చక్కగా తీర్చిదిద్దోచ్చు. ప్లేస్? ను బట్టి మెటల్ ప్లాంట్స్, చిన్న చిన్న మొక్కలతో డెకరేట్ చేయొచ్చు.

వాల్ డెకరేషన్: పండుగ అనగానే ఇంటినిపూలతో అలంకరిస్తారు. కానీ, ఈసారి కొంచెం డిఫరెంట్ గా పూలతో కాకుండా ఎక్కువ రోజులు ఉండేలా పెయింటింగ్స్, వాల్ ఫ్రేమ్స్ డెకరేట్ చేసుకోవచ్చు. మార్కెట్లో రకరకాల ఫ్రేమ్స్, హ్యాంగింగ్స్ దొరుకుతున్నాయి. వాటితో గోడలను అలంకరించుకుంటే బాగుంటుంది. చూడచక్కని పీట: గణపయ్యను పెట్టేందుకుతీసుకునే పీట కలర్? ఫుల్? గా ఉండాలి. మంచి మంచి డిజైన్లు, రంగులతో పీటలు దొరుకుతున్నాయి. కాబట్టి వినాయకుడి విగ్రహం పెట్టే చోటు, గోడలకు ఉన్న రంగులను బట్టి పీటను




సెలెక్ట్ చేసుకోవాలి. దాంతో పాటు దానిపైన వేసే మ్యాట్ కూడా కలర్? ఫుల్? గా ఉండాలి.

పూలతో చక్కగా: ఏ పండుగైనా. ..పూజైనా పూలు లేనిది పూర్తికాదు. వినాయకుడిని రకరకాల, రంగు రంగుల పూలతో అలంకరిస్తే భలే అందంగా ఉంటుంది. అందుకే, రంగు రంగుల పూలను సెలెక్ట్ చేసుకుంటే బాగుంటుంది. వాటితో చక్కటి మాలను అల్లి వినాయకుడికి వేయొచ్చు. పీఠాన్ని అలంకరించొచ్చు. ఇంటి ముందు, పూజగది, పీఠం ఎదుట పూలతో డిజైన్లు, ముగ్గులు వేయొచ్చు.

లైట్లు, క్యాండిల్స్: డెకరేషన్స్ అన్నింటికీ లైట్లు,క్యాండిల్స్ అదనపు హంగులు ఇస్తాయి. దానికోసం దీపాలు, క్యాండిల్స్, స్ట్రింగ్ లైట్స్ వాడొచ్చు. పూల ముగ్గును కూడా దీపాలతో అలంకరించొచ్చు.